www.prajasakti.com

ప్రజాశక్తి

ఆదివారం 1 అక్టోబర్ 2023

5

తిరుపతి



లైంగికంగా వేధిస్తే కఠిన చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

పని ప్రదేశాలలో లైంగిక వేధింపుల సమస్యను సీరియస్‌గా తీసుకుని కఠిన చర్యలు తీసుకుంటామని, 2013 నాటి చట్టాన్ని పటిష్టంగా అమలు చేస్తామని కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి హామీ ఇచ్చారు. శనివారం తిరుపతి కలెక్టరేట్లో శ్రామిక మహిళా నేతలు ఎన్.వాణీశ్రీ, బుజ్జి, పి.హేమలత, జయంతి, సాయిలక్ష్మి తదితరుల ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. తిరుపతి జిల్లాలో స్థానిక కమిటీ పనిలో లేదని, అసలు కమిటీ ఉన్నట్లుగా జిల్లా ప్రజానీకానికి తెలియదని, సమస్యలను ఎవరికి వివరించాలో అర్థం కాని పరిస్థితిలో మహిళలు ఉన్నారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అక్టోబర్ మొదటివారంలో లైంగిక వేధింపుల సమస్యపై ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని కలెక్టర్ తెలిపారు.

వజ్జావారిపాలెం పిహెచ్‌సిలో డాక్టర్ గైర్హాజర్

జగనన్నా... వైద్యులేరన్నా..!

విధులకు సిబ్బంది సహా డుమ్మా

రోగులకు అగచాట్లు

ప్రజాశక్తి - ఓజిలి

జనం వద్దకే జగనన్న ఆరోగ్య సురక్షను ప్రభుత్వం తీసుకెళుతుంటే, ఓజిలిలో మాత్రం ఆస్పత్రిలో వైద్యులే లేకపోవడం విమర్శలకు తావిస్తోంది.. వైద్యాధికారి, ఫార్మసిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్ అందరూ శనివారం 'ప్రజాశక్తి' పరిశీలనలో గైర్హాజరయ్యారు.

రాష్ట్ర ప్రభుత్వం వైద్యరంగాన్ని బలోపేతం చేస్తూ జగనన్న సురక్షను ఆర్భాటంగా శనివారం ప్రారంభించింది. అయితే కొంతమంది వైద్యులు, సిబ్బంది లక్ష్యానికి తూట్లు పొడుస్తున్నారు. ఓజిలి మండలంలోని వజ్జావారిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహించే వైద్యాధికారి, ఫార్మసిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్ ముగ్గురూ ఒకేరోజు విధులకు డుమ్మా కొట్టారు. దీంతో రోగులు చాలాసేపు నిరీక్షించి విసుగుచెంది వెళ్లిపోవడం కనిపించింది. వజ్జావారిపాలెం పిహెచ్‌సిలో ఇద్దరు వైద్యాధికారులు ఉన్నారు. అందులో ఒక వైద్యాధికారిణి సెలవుపై ఉన్నారు. ఉన్న ఒకే ఒక్క డాక్టర్ విధులకు సక్రమంగా హాజరుకాకపోతే ఎలా అని రోగులు మండిపడుతున్నారు. ఆస్పత్రికి సక్రమంగా వస్తే చాలు, మా ఇళ్లకొచ్చి చూసినంత పుణ్యమని వాపోతున్నారు. ప్రభుత్వ నిబంధన ప్రకారం ఓజిలి మండలంలో ఉదయం 9 నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకూ వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండాల్సి ఉంది. సమావేశాలు, శిక్షణా తరగతులు పేర్లు చెప్పి వైద్యులు విధులకు గైర్హాజరవుతున్నారని మండల ప్రజలు ధ్వజమెత్తుతున్నారు. ప్రభుత్వం ఏర్పాటుచేసిన బయోమెట్రిక్ గాల్లో కలిసిపోయింది. ఇష్టానుసారంగా వైద్యసిబ్బంది విధులకు హాజరవుతున్నారు. మరోవైపు ఉన్నతాధికారుల పర్యవేక్షణ అంతంతమాత్రంగానే ఉంది. ఏదిఏమైనా వ్యాధుల సీజన్‌లో వైద్యసిబ్బంది విధులకు డుమ్మా కొట్టడం ఏంటని స్థానికులు మండిపడుతున్నారు.

నాకు సంబంధం లేదు :

డాక్టర్ మస్తానమ్మ, ప్రోగ్రాం ఆఫీసర్

వజ్జావారిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న వైద్యులు, సిబ్బంది గైర్హాజర్‌పై ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ మస్తానమ్మను వివరణ కోరగా తనకు ఏమాత్రం సంబంధం లేదని చెప్పారు. మరో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వికాస్ మాట్లాడుతూ వైద్యులు, సిబ్బంది గైర్హాజర్‌పై విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని చెప్పారు.

గప్‌చిప్‌గా 'తెల్లరాయి' తరలింపు

ప్రజాశక్తి - గూడూరు

గుల్లగా కొట్టిపెట్టిన తెల్లరాయి

గూడూరు డివిజన్‌లో తెల్లరాయి అక్రమ తవ్వకాలు జోరందుకున్నాయి. తెల్లరాయికి మంచి ధర ఉండడంతో అక్రమ వ్యాపారులు ఎటువంటి అనుమతులు లేకుండానే తవ్వకాలు చేపట్టి గప్‌చిప్‌గా తరలించేస్తున్నారు. ఏదైనా ఫిర్యాదులు వస్తే ఆర్డీవో కిరణ్‌కుమార్ స్పందిస్తున్నా, సంబంధిత శాఖ అధికారులు ఏమాత్రం చలనం లేకుండా ఉండటం అనుమానాలకు తావిస్తోంది.

గూడూరులు పలు ప్రాంతాల్లో ఆర్‌డిఒ ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు దాడులు నిర్వహించి మిషన్లను సీజ్ చేసి కేసు నమోదు చేశారు. తిమ్మసముద్రం గ్రామంలో అక్రమంగా తెల్లరాయి తీస్తున్న రెండు హిటాచీ మిషన్లను ఆర్ఐ చక్రపాణి, విఆర్ఒ రాధాక్రిష్ణయ్యలు స్వాధీనం చేసుకుని సీజ్ చేశారని తెలిసింది. అయితే వాటిని గూడూరుకు తరలించేందుకు వర్షం రావడంతో అక్కడే నిలిపేశారు. ఆర్‌డిఒ ఆదేశాల మేరకు శనివారం వాటిని గూడూరుకు తరలించి నిర్వాహకులపై కేసు నమోదు చేయనున్నట్లు తెలుస్తోంది. సీజ్ చేసిన రాయి అక్రమ వ్యాపారులకు దక్కకుండా చూడాల్సి ఉంది. గూడూరు, సైదాపురం మండలాల్లో విరివిగా లభించే పల్సర్, క్వార్జ్‌లకు లక్షల్లో ధర పలుకుతోంది. దీంతో అక్రమ వ్యాపారుల దందా అధికమయ్యింది. ప్రభుత్వ భూమి, మేత పోరంబోకు భూములు సైతం వదలకుండా, ఎలాంటి ప్రభుత్వ అనుమతులూ తీసుకోకుండా బావుల్లో లోతు గుంటలు తీస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నారు. అపుడపుడు కొంతమేర రెవెన్యూ నుంచి స్పందన ఉన్నా, మైనింగ్, విజిలెన్స్ అధికారులపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా తెల్లరాయి అక్రమ రవాణాను అడ్డుకుని, సహజ వనరులను కాపాడాల్సి ఉంది.

భవ్యశ్రీ మృతికి కారకులను ఉరి తీయాలి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

ఇంటర్ విద్యార్థిని భవ్యశ్రీ మృతికి కారకులైన వారిని ఉరి తీయాలని సీపీఎం పట్టణ బాధ్యుడు గంధం మణి డిమాండ్ చేశారు. భవ్యశ్రీ కేసు విచారణలో ప్రభుత్వం మొద్దు నిద్ర వీడాలనీ, నిష్పక్షపాతంగా విచారణ జరగాలని కోరారు. స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద భవ్యశ్రీ కుటుంబానికి న్యాయం చేయాలంటూ సీపీఎం ఆధ్వర్యంలో శనివారం నిరసన తెలిపారు. గంధం మణి మాట్లాడుతూ చిత్తూరు జిల్లా పెనుమూరు మండలం వేణుగోపాలపురానికి చెందిన మునిక్రిష్ణ, పద్మావతి దంపతుల కుమార్తె భవ్యశ్రీ (16) మతి చెంది రెండు వారాలు కావస్తున్నా విచారణ ఎందుకు ముందుకు సాగడం లేదని ప్రశ్నించారు. భవ్యశ్రీ మతికి కారణాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నా పోలీసులు ఆత్మహత్య డ్రామాలు ఎందుకు ఆడుతున్నారని నిలదీశారు.. భవ్యశ్రీ మతికి కారకులెవరైనా అరెస్టు చేసి ఉరి శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఆందోళనలు ఉధతం చేస్తామని హెచ్చరించారు. పెనగడం గురవయ్య, లతా రెడ్డి, నాగరాణి, కేశవమ్మ, గెడి వేణు, రాజా, ఈశ్వరయ్య, కుమార్, ఉస్మాన్, అన్వర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

గూడూరు టౌన్‌లో... ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. షఫీ హారన్ ఆధ్వర్యంలో 500 మంది విద్యార్థులు పాల్గొన్నారు. దేశంలో మహిళలకు రక్షణ కరువయ్యిందని, భవ్యశ్రీని నలుగురు యువకులు అత్యాచారం చేసి చంపేశారన్నారు. ఇంతవరకూ నిందితులను అరెస్టు చేయలేదన్నారు. అనంతరం సబ్‌కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు.

శ్రీజ టర్నోవర్ రూ.933 కోట్లు

అందరి సహకారంతో సాధ్యం : కుంటపల్లి శ్రీదేవి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

తిరుపతి కేంద్రంగా ప్రపంచంలోనే అతిపెద్ద మహిళా యాజమాన్య పాల ఉత్పత్తిదారుల సంస్థగా పేరుగాంచిన శ్రీజ మహిళా మిల్క్ ప్రొడ్యూసర్ కంపెని లిమిటెడ్ 2022-23 ఆర్థిక సంవత్సరానికి గాను రూ.933 కోట్ల టర్నోవర్ చేరుకుందని శ్రీజ ఛైర్ పర్సన్ కుంటపల్లి శ్రీదేవి తెలిపారు. శ్రీజ 10వ వార్షిక సర్వసభ్య సమావేశాన్ని తిరుపతి వెటర్నరీ కళాశాల ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుంటపల్లి శ్రీదేవి మాట్లాడుతూ శ్రీజ సంస్థ గత ఆర్థిక సంవత్సరం 2022-23 లో రు.933 కోట్ల టర్నోవరును సాధించిందని, గతేడాదితో పోలిస్తే 32 శాతం పెరిగిందన్నారు. ఈ ఆర్థిక సంవత్సర్భనికి గాను 50,953 మంది అర్హులైన మహిళా సభ్యులకు రూ.6.93 కోట్ల బోనస్‌ను, 5 లీటర్ల స్టెయిన్ లెస్ స్టీల్ పాలక్యానులను పంపిణీ చేశామన్నారు. 2022-23 కుగాను పాల బిల్లుల రూపంలో రూ.672కోట్లను మహిళా సభ్యుల బ్యాంకు ఖాతాలలో నేరుగా జమ చేశామన్నారు. గతేడాది సభ్యులకు రూ.1.78 కోట్లను డివిడెండ్ రూపంలో చెల్లించటానికి పాలక మండలి సిఫార్సు చేసినట్లు చెప్పారు. శ్రీజ సంస్థ ముఖ్యకార్యనిర్వహణాధికారి జయతీర్థచారి మాట్లాడుతూ నేషనల్ డైరీ డెవలప్‌మెంట్ బోర్డ్(ఎన్‌డిడిబి), భారత ప్రభుత్వ సహకారంతో పలు ప్రాజెక్టులను ప్రారంభించినట్లు తెలిపారు. శ్రీజ సంస్థ, చిత్రావతి ఫోడర్, అగ్రి ప్రొడ్యూసర్ కంపెనీని స్థాపించి దాని ద్వారా ఎంపికచేసిన కరవు పీడిత ప్రాంతాల రైతులకు పచ్చిగడ్డి, ఎండుగడ్డి, సైలేజ్ సంవత్సరం పొడవునా అందుబాటులో ఉండటంతో పాటు రైతులకు లాభసాటిగా ఉండేలా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. అదేవిధంగా రాష్ట్రీయ గోకుల్ మిషన్ పథకం క్రింద "సెక్స్ సార్టెడ్ సెమెన్" ను పశువులకు అందుబాటులోనికి తెచ్చి రైతుల ఉత్పాదకత, పశు ఆరోగ్యం పెంపొందించేలా చేస్తున్నామన్నారు. అలాగే, భారతదేశంలోనే దిగ్గజ సంస్థలైన టాటా ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్, టీవిఎస్ మోటార్స్ లిమిటెడ్ వారి సహాయ సహకారంతో తమిళనాడులో 3 పాల శీతలీకరణ్ కేంద్రాలను ప్రారంభించి ఆ చుట్టుపక్కల గ్రామాల రైతులకు మేలు కలిగేలా చేస్తున్నామన్నారు. శ్రీజ సంస్థ ప్రారంభం నుండి మహిళా పాడిరైతులు ఆర్థిక స్వావలంబన సాధించేందుకు కషిచేస్తూ, వారు సరఫరా చేసిన పాలకు అత్యంత గిట్టుబాటుధర చెల్లించడం గత 9 సంవత్సరాలుగా చేస్తూ ఒక బెంచ్ మార్క్‌ను సష్టించామన్నారు. దీంతో తప్పక ఈ ప్రాంతంలోని అన్ని డెయిరిలు కూడా ఎంతో కొంత రైతులకు ధరలు పెంచి చెల్లించవలసిన అవసరాన్ని తీసుకువచ్చామన్నారు. తద్వారా శ్రీజ సభ్యత్వంతో సంబంధం లేకుండా ఈ ప్రాంత పాడిరైతులందరికి గత దశాబ్ధంలో మంచి ధర వచ్చేలాగా శ్రీజ సంస్థ కషిచేసిందన్నారు.

వెటర్నరీ కళాశాలలో శ్రీజ సర్వసభ్య వార్షిక సమావేశం

మోత మోగించారు..!

పంబ జోళ్లతో టీడీపీ నిరసన

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అరెస్టును టీడీపీ వివిధ రూపాల్లో ఖండిస్తోంది. ముఖ్యంగా శ్రీకాళహస్తిలో ఆ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి బొజ్జల సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో సామాజిక వర్గాల వారీగా రిలే దీక్షలు చేపడుతూ వారి కులవత్తులు ఉట్టి పడేలా నిరసన ప్రదర్శనలు చేస్తున్నారు. మొన్న బీసీలు మగ్గం, రాట్నం తోటి నిరసన తెలపగా, నిన్న ఎస్సీలు డప్పుల తోటి తమ నిరసన గళాన్ని వినిపించారు. శనివారం ఎస్టీ నాయకులు పంబ జోళ్ళు కొట్టి తమ నాయకుడి అరెస్టుని ఖండించారు. ఎస్టీ సెల్ నాయకుడు సుబ్బయ్య, ఎస్సీవీ దిలీప్ నాయుడు, నారాయణ యాదవ్, కాసరం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గూడూరులో... రాష్ట్రంలో స్కిల్ డెవలప్‌మెంట్‌ను ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించిన ఘనత చంద్రబాబుకు దక్కుతుందని మాజీ శాసనసభ్యులు పాశిం సునీల్‌కుమార్, పోలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, వెంకటగిరి శాసనసభ్యులు ఆనం రాంనారాయణరెడ్డి అన్నారు. శనివారం ముఖ్య నేతలతో కలిసి ఆదిశంకర కాలేజీలో ఉన్న స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను సందర్శించారు. ఎక్విప్‌మెంట్ 10 కోట్ల రూపాయలు విలువ చేస్తుందని, రాష్ట్రంలో 40 నైపుణ్యాభివృద్ధి కేంద్రాలను నెలకొల్పే నిమిత్తం ప్రభుత్వం తన వాటా విలువ 371 కోట్లను పూణేకు చెందిన డిజైన్‌టెక్ సంస్థకు ఇచ్చిందన్నారు. 2 లక్షల 13వేల మంది విద్యార్థులు నైపుణ్య శిక్షణ పొందారని తెలిపారు.

తిరుపతిలో.. ఎంఆర్‌పల్లి కూడలి గాంధీ విగ్రహం వద్ద టిఎన్ఎస్ఎఫ్ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు కొట్టే హేమంత్‌రాయల్ ఆధ్వర్యంలో మోత మోగించారు. ఈ కార్యక్రమంలో శ్రీరాములు, కొండారెడ్డి, శ్రీనివాసులు పాల్గొన్నారు. **పుత్తూరులో...** పార్లమెంటరీ అధ్యక్షులు గంజి మాధవయ్య, గాలి జీవరత్నంనాయుడు, డిజి ధనపాల్ తదితరుల ఆధ్వర్యంలో మోత మోగించారు.

వేలూరులో అస్సాం రోగులకు వసతులు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

అస్సాం రాష్ట్రం నుంచి వచ్చే రోగులకు వేలూరులో ప్రత్యేక వసతులు ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని ఆ రాష్ట్ర సీఎం డాక్టర్ హిమంత బిశ్వ శర్మ తెలిపారు. వేలూరు సత్వాచ్చారిలో నూతనంగా నిర్మించిన భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఆయనకు వీఐటీ ఛాన్సలర్ విశ్వనాథన్, నరువి ఆసుపత్రి ఛైర్మెన్ జీవీ సంపత్ పుష్పగుచ్చాన్ని ఇచ్చి స్వాగతం పలికారు. సీఎం మాట్లాడుతూ వీఐటీలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు వేలూరుకు వచ్చి పలు సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇంకా ఆసుపత్రులకు వచ్చే రోగులకు సౌకర్యవంతంగా భవనం నిర్మించినట్లు తెలిపారు. అందరికీ అనుకూలంగా భవనం ఉపయోగపడుతుందన్నారు.

మాకు న్యాయం చేయండి : రుయా మాజీ ఉద్యోగులు

ప్రజాశక్తి -తిరుపతి సిటీ ప్రాణాలకు తెగించి కరోనా సమయంలో రుయా ఆసుపత్రిలో విధులు నిర్వహించిన తమను ఏకపక్షంగా తొలగించారని, ఏళ్ల తరబడి రుయా అధికారుల చుట్టూ తిరుగుతున్నా తమకు న్యాయం చేయడం లేదని కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డికి బాధితులు తమ గోడును వెళ్లబోసుకున్నారు.. శనివారం జిల్లా కలెక్టర్‌ను కలిసిన బాధితులు మాట్లాడుతూ 2018 - 2021 కాలంలో నక్షత్ర ఏజెన్సీలో ఎంఎన్‌ఓ, ఎఫ్ఎన్‌ఓ, డేటా ఎంట్రీ ఆపరేటర్లుగా 30 మందికి పైగా తాము విధులు నిర్వహించామని, రాష్ట్ర ప్రభుత్వం అకారణంగా తమను ఉద్యోగాల నుంచి నిలిపివేసిందని, అవకాశం ఉన్నప్పుడు తొలగించిన వారికి ప్రాధాన్యతనిస్తామని నాడు ప్రకటించారని తెలియజేశారు. రుయా ఆసుపత్రి ఉన్నతాధికారులతో మంగళవారం సమావేశం నిర్వహించి తొలగించిన వారి విషయమై చర్చిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాధితులు విజయానంద్, సుబ్రహ్మణ్యం, బాపూజీ నాయక్, శంకర్రావు, రెడ్డి ప్రసాద్ పాల్గొన్నారు.

ఇస్రో క్విజ్ పోటీల్లో రెయిన్‌బో ప్రతిభ

ప్రజాశక్తి -రేణిగుంట



ఇస్రో క్విజ్ పోటీలలో రెయిన్‌బో విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించి విజేతలుగా నిలిచారని రెయిన్బో గ్రూప్ ఆఫ్ స్కూల్స్ కరస్పాండెంట్ అతావుల్లా ఖాన్ ఆనందం వ్యక్తం చేశారు. ఇస్రో ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలలో భాగంగా జరిగిన క్విజ్ పోటీలలో రెయిన్‌బో విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు. క్విజ్ విభాగంలో ప్రథమ బహుమతి వంశీ, తతీయ బహుమతి ఎమ్ డీ అమాన్, డ్రాయింగ్‌లో ద్వితీయ బహుమతి లుఫ్తీయా సాధించారు. పోటీలలో అద్భుతమైన ప్రదర్శన కనబరిచిన విద్యార్థులను శ్రీహరికోటలోని ప్రతిష్టాత్మకమైన సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ లో జరగబోయే పోటీలలో వారికి తగిన స్థానాన్ని సంపాదించిపెట్టింది. ఇస్రో క్విజ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులను రేణిగుంట మండల విద్యాశాఖ అధికారులు ఇందిరా దేవి, రంగనాదయ్య, రెయిన్‌బో పాఠశాల కరస్పాండెంట్ అతావుల్లా ఖాన్ అభినందనలు తెలిపారు.

పెరటాశి 'పోటు'

భక్తులతో క్యూలైన్ల బారులు

సర్వదర్శనానికి 48 గంటలు
5 కిలోమీటర్ల మేర క్యూలైన్లు
రద్దీకి అనుగుణంగా టిటిడి ఏర్పాట్లు

ప్రజాశక్తి - తిరుమల

తమిళ పెరటాశి నెల రెండో శనివారంతో పాటు, వరుస సెలవులు ఉండడంతో తిరుమల కొండ భక్తులతో పోటెత్తింది. తిరుమలకు వెళ్లే రహదారులన్నీ భక్తులతోనూ,. అలిపిరి వద్ద ఉన్న పార్కింగ్ ప్రాంతాలన్నీ వాహనాలతోనూ నిండిపోయాయి. అలిపిరి నుంచి ఎస్వీ వేద విశ్వ విద్యాలయం వరకూ తమిళనాడు రాష్ట్రం నుంచి వచ్చిన బస్సులతో నిలిచి ఉన్నాయి. శుక్రవారం నుంచి అలిపిరి రహదారికి ఇరువైపులా బస్సులు బారులు తీరి ఉన్నాయి.

వైకుంఠం క్యూ కాంప్లెక్స్ 1, 2, నారాయణగిరి షెడ్లలోని అన్ని కంపార్ట్‌మెంట్లు నిండిపోయి, క్యూ లైన్లు నందకం విశ్రాంతి భవనం దాటి ఐదు కిలోమీటర్లకు పైగా విస్తరించాయి. ఈవో ఎవి.ధర్మారెడ్డి ఆదేశాల మేరకు టీటీడీలోని అన్ని విభాగాల అధికారులు అప్రమత్తంగా ఉండి భక్తులకు అందిస్తున్న సౌకర్యాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. గురువారం నుండి క్యూ లైన్లలో వున్న భక్తులకు అన్నప్రసాదాలు, తాగునీరు, పాలు, మజ్జిగ నిరంతరాయంగా టీటీడీ అందిస్తోంది. దాదాపు 2500 మంది శ్రీవారి సేవకులు నిరంతరాయంగా భక్తులకు సేవలు అందిస్తున్నారు. వైకుంఠం కంపార్ట్‌మెంట్లు, నారాయణగిరి షెడ్లు, బయట క్యూ లైన్లు, లగేజీ కౌంటర్లు, లడ్డూ కౌంటర్లు, అన్నప్రసాదం, రిసెప్షన్, కల్యాణకట్ట, ఆలయంలోపల క్యూ లైన్ల నిర్వహణ, చెప్పుల్ స్టాండ్‌లు మొదలైన వాటి వద్ద వివిధ షిఫ్టుల్లో సేవలందిస్తున్నారు. వివిధ శాఖలు యాత్రికుల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ వేచి ఉన్న యాత్రికులకు సౌకర్యాలు కల్పిస్తున్నాయి. సెప్టెంబర్ 30వ తేదీ నాటికి శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనానికి టోకెన్ లేని భక్తులకు దాదాపు 48 గంటల సమయం పడుతోంది. టీటీడీ రేడియో బ్రాడ్‌కాస్టింగ్ విభాగం ఈ విషయమై తెలుగు, తమిళం, కన్నడ, హిందీ, ఇంగ్లీష్ భాషలలో నిరంతరం ప్రకటనలు చేస్తోంది. దర్శనం కోసం ఎక్కువ సమయం వేచి ఉండవలసి వస్తోంది. కావున ఈ దర్శన సమయాన్ని దష్టిలో ఉంచుకుని భక్తులు తమ ప్రయాణాన్ని రూపొందించుకోవాలని టీటీడీ విజ్ఞప్తి చేస్తోంది. రద్దీ దష్ట్యా సర్వదర్శనం టోకెన్ల కోటా తగ్గించడం గమనార్హం

అలిపిరిలో సామాన్య భక్తులకు కేటాయించే సర్వదర్శనం టోకెన్లను టిటిడి కుదించింది. 25వేల టోకెన్లను కేటాయించాల్సి వున్నా 19 వేలకు పరిమితం చేయడం భక్తుల నుండి వ్యతిరేకత వ్యక్తమౌతుంది. వేలాది మంది భక్తులు శ్రీవారి దర్శనం కాకుండా తిరుగుముఖం పడుతున్నారు. ఆలయం వద్ద కొబ్బరి మొక్కు చెల్లించి వెళ్లడం బాధాకరంగా ఉందని తమిళనాడు వానియంబడికి చెందిన కదిరివేలు అనే భక్తుడు 'ప్రజాశక్తి'కి తెలిపారు. కుటుంబసమేతంగా వచ్చిన శ్రీనివాసన్ తాను ప్రతిఏటా పెరటాసి మాసంలో తిరుమలకు వచ్చి శ్రీవారి దర్శన భాగ్యం చేసుకునే వాడినని, ఈ పర్యాయం తాను దర్శించుకోకుండా వెళ్లడం బాధగా ఉందన్నారు. టిటిడి అన్ని సదుపాయాలు చేస్తున్నమని చెప్పి దర్శనం కాకుండా కిలోమీటర్ల కొద్దీ భక్తులను తీవ్ర ఇబ్బందులు పాల్జేస్తోందని తెలిపారు.

మరో మూడు శనివారాల్లో ఉచిత దర్శనం మాత్రమే

పెరటాసి నెల కారణంగా అక్టోబర్ 1 వతేది, 7 వతేది, 8 వతేది, 14 వతేదీన కేటాయించే సర్వదర్శనం టోకెన్లను రద్దు చేసినట్టు టిటిడి ప్రకటించింది.

శనివారం సాయంత్రానికి అందిన సమాచారం:

శనివారం సాయంత్రానికి అందిన సమాచారం మేరకు శ్రీవారికి 34,800 మంది భక్తులు కల్యాణకట్టలో తలనీలాలు సమర్పించుకున్నారు. అలిపిరి మార్గం గుండా కాలినడకన 21వేల మంది నడిచిరాగా శ్రీవారి మెట్టు మార్గంలో 12 వేల మంది చేరుకున్నారు. అలిపిరి మార్గంలో 8,600 వాహనాలు తిరుమలకు చేరుకున్నాయి.

అంతా 'విష్ణు' మాయ

ప్రజాశక్తి-తిరుపతి సిటి

తిరుమల కొండ. ప్రపంచంలోనే ప్రసిద్ధిగాంచిన అధ్యాత్మిక క్షేత్రం. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న హిందు దేవాలయాల్లో పేరెన్నిక గలది. నిత్యం లక్షలాది మంది భక్తులు, యాత్రికులు తచ్చాడే ప్రాంతం. వేలాది మంది టిటిడి ఉద్యోగులు తిరుగాడే స్థలం. పోలీసులు, టిటిడి విజిలెన్స్, ఎస్‌పిఎఫ్ ఫోర్సు, కేంద్ర బలగాలు అనుక్షణం పహార కాసే ప్రదేశం. ఏ దిక్కు చూసినా, మారు మూల సందుల్లో సైతం డేగ కన్నుకన్నా మిన్నగా నిఘా కన్నుల పర్యవేక్షణ. భద్రతకు మరోపేరు, పర్యవేక్షణకు ఆది దిక్సూచి. అలాంటి ప్రాంతంలో చోరీలు జరగడం విస్మయం. అది కూడా జనంతో కిటకిటలాడే ప్రాంతంలోని భక్తుడి జేబులో పర్సో, బహిరంగ ప్రదేశాల్లో నిద్రిస్తున్న యాత్రికుడి బ్యాగో కాదు సుమా.. 18 టన్నులు బరువుండే బారీ బస్సు, సేవాదృక్పథంతో పలు కంపెనీలు విరాళంగా అందజేసిన కారు, బైక్ లాంటి వాహనాలే. ఇంతటి భద్రతకు, నిఘాకు అందకుండా చోరీలు చేస్తున్నది అనుభవస్తుడైన పాత నేరస్తుడు కాదు, పట్టుమని 19 ఏళ్లు కూడా నిండని, ఓ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి కావడం గమనార్హం.

తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు సెప్టెంబరు 18 నుంచి 27వ తేది వరకు నిర్వహించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా స్థానిక పోలీసులు, విజిలెన్స్ సిబ్బంది, కేంద్ర బలగాలతో పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి వేలాది మంది పోలీసులను పిలిపించి భద్రత ఏర్పాటు చేశారు. ఓ పక్క తిరుమల ఆలయ మాఢవీధుల్లో స్వామివారి వాహన సేవలు జరుగుతున్నాయి. అప్పటి వరకు యాత్రికులకు రవాణా సౌకర్యం కల్పించి, చార్జింగ్ అయిపోవడంతో టిటిడికి చెందిన ఓ ఎలక్ట్రికల్ బస్సుకు తిరుమల ఫైర్‌స్టేషన్ వద్ద బ్యాటరీ చార్జింగ్ పెట్టారు. అక్కడి వరకు అంతబాగానే ఉంది. తిరుమల ఫైర్‌స్టేషన్ వద్ద చార్జింగ్ పాయింట్‌లో ఉండాల్సిన ఎలక్ట్రిక్ బస్సు ఆ మరుసటి రోజు ఉదయం నాయుడుపేట-సూళ్లురుపేట జాతీయ రహదారిలో ఉండడంతో అవాక్కు అవడం టిటిడి అధికారులు వంతైంది. తిరుమల ఫైర్ స్టేషన్ వద్ద పెట్టిన ఎలక్ట్రికల్ బస్సు కనిపించకపోవడంతో స్థానిక సిబ్బంది, అధికారులు వెతుకులాట ప్రారంబించారు. సమీపంలోని సిసి కెమెరాలు, చెక్‌పాయింట్ల వద్ద పరిశీలించి, బస్సులో నూతన సాంకేతికతతో ఏర్పాటు చేసిన జిపిఎస్ సిస్టమ్‌తో, నాయుడుపేటలోని స్థానికులు సమాచారంతో ఎట్టకేలకు బస్సును స్వాధీనం చేసుకున్నారు. బస్సును మాయం చేసిన వారి కోసం గాలింపులు, విచారణ చేపట్టారు. ఎట్టకేలకు అదే ధర్మరథాల్లో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగిగా పని చేసే విష్ణు ఈ పనికి పాల్పడ్డాడని ఓ అంచనాకి వచ్చి, అతనికోసం గాలిస్తున్నారు. 19 ఏళ్లు కూడా నిండని, ఓ చిరుద్యోగి, పొట్టకూటికోసం పని చేస్తున్న వ్యక్తి అత్యాశతో ఒకడే బస్సును తస్కరించాడంటే నమ్మశక్యం కాని విషయం. అంతా విష్ణు మాయే అని చెప్పకుండా.. ఇందులో ఎవ్వరి ఎవ్వరి ప్రమేయం ఉంది, ఎవ్వరైన ప్రోత్సహించారా అనే కోణంలో పోలీసులు విచారణ జరపాల్సిన అవసరం ఉంది. ఇదంతా జరగాలంటే అనుమానితుడు పోలీసులకు చిక్కాలి. అతని కోసం ఇప్పటికే పోలీసులు పట్టించిన వారికి 10 వేల నజరాన ప్రకటించడం గమనార్హం. బస్సు చోరీ ఒకటే కాదు సుమా... పది రోజుల క్రితం టిటిడికి చెందిన ఎలక్ట్రికల్ హుడాయి కారును చోరీ చేసి బ్యాటరీ అయిపోవడంతో వేరే చోట వదిలేసి పారిపోయారు, నెల క్రితం అదే తిరుమలలో ఎలక్ట్రిక్ బైక్‌ను సైతం చోరీ చేశారు. వరస ఘటనలో తిరుమల భద్రత ప్రశ్నార్ధకంగా మారింది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా టిటిడి భద్రత విభాగం మరింత పట్టిష్ట చర్యలు తీసుకుని, భక్తులకు భరోసా కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

మా కడుపులు కొట్టొద్దు...

పాపవినాశనం దుకాణదారుల అభ్యర్థన

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): 'దశాబ్దాల కాలంగా తిరుమల పాపవినాశనంలో దుకాణాలు నిర్వహించి కుంటూ పొట్ట పోసుకుంటున్నాము, ఉన్నట్టుండి కొత్త దుకాణాలు ఏర్పాటుతో మా కడుపులు కొట్టొద్దు...!' అని మీడియా ముందు దుకాణదారులు వాపోయారు. శనివారం సాయంత్రం తిరుమల పాపవినాశనంలో దుకాణాలు పెట్టించుకు చెక్కల అరలు రావడంతో ఒక్కసారిగా అక్కడి షికారులు, స్థానిక దుకాణదారులు తిరుపతి కపిలతీర్థం వద్ద గల అటవీశాఖ కార్యాలయంలో జిల్లా అటవీ శాఖ అధికారికి తమ మొరను వినిపించడానికి పెద్ద సంఖ్యలో వచ్చారు. అయితే జిల్లా అటవీశాఖ అధికారి అందుబాటులో లేకపోవడంతో వర్షంలో దిక్కుతోచని పరిస్థితుల్లో అక్కడే ఉన్నారు. కొత్త దుకాణాలను ఏర్పాటు చేయకుండా అటవీ శాఖ ఉన్నతాధికారులు, ప్రభుత్వ పెద్దలను ఆశ్రయిస్తామని, సమ్మత నిరసనలు చేపడతామని ఈ కొత్త దుకాణాలపై తెచ్చిన ఆర్డర్ పై కోర్టును ఆశ్రయిస్తామని మీడియాకు తెలిపారు.

కపిలతీర్థం వద్ద తిరుమల పాపవినాశనం దుకాణదారులు

రేషన్ కందిపప్పు కట్

-చేతులెత్తేసిన ప్రభుత్వం -కార్డుదారులకు సబ్సిడీ లేనట్టే..

ప్రజాశక్తి - బాలాయపల్లి : కార్డుదారులకు సబ్సిడీపై ఇచ్చే కందిపప్పు విషయంలో ప్రభుత్వం చేతులెత్తేసింది. ఇక రేషన్‌తో పాటు కంది పప్పు పంపిణీ చేయలేమని తేల్చేసింది. ఐదు నెల నుంచి కొన్ని ప్రాంతాలకే పరిమితం చేసిన ప్రభుత్వం రెండు నెలల నుంచి కేటాయింపులు నిలిపివేసింది. జిల్లా వ్యాప్తంగా 1,292 రేషన్‌షాపుల పరిధిలో 6.30లక్షల మంది తెల్లకార్డుదారులు ఉండగా ప్రతినెలా 639 మెట్రిక్ టన్నుల కందిపప్పును కేటాయించాల్సి ఉంది. కానీ ప్రభుత్వం ఐదు నెలల నుంచి కేటాయింపులు నిలి పేసింది. దీంతో పేదలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వానికి భారం

బహిరంగ మార్కెట్లో కిలో కందిపప్పు రూ.150 పలుకుతుండగా రేషన్‌షాపుల ద్వారా సబ్సిడీపై రూ.67కు ఇవ్వడంతో ప్రభుత్వంకు అధనంగా భారం పెరిగిందని కందిపప్పు సరఫరాను ప్రభుత్వం ఆపేసింది. గ్రామాల్లో రేషన్ కార్డు లబ్ధిదారుల సమాచారం మేరకు కంది పప్పు ధర పెరగడంతోనే ప్రభుత్వం కొనడం లేదని డీలర్లే స్వయంగా చెబుతున్నారు. కార్డు దారులకు కొంత మంది రేషన్ సరుకులు వాహనదారులు ఇంటి వద్దకే వచ్చి సరుకులు ఇవ్వడం లేదని ఆరోపిస్తున్నారు. గతంలో కొన్ని రోజులు సరుకులు ఇంటికి తీసుకొచ్చే వారు ప్రస్తుతం ఇవ్వడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. కందిపప్పు పరిస్థితి ఇలా ఉండగా ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా గోధుమ పిండి పంపిణీకి శ్రీకారం చుట్టింది. గత నెలలో పంపిణీ చేయగా ఈ నెలలో కూడా కొనసాగించింది. అయితే జిల్లా వ్యాప్తంగా ఉన్న కార్డులందరికీ కాకుండా కేవలం పట్టణ ప్రాంతాలు (నగరపాలక సంస్థలు, మునిసిపాల్టీలు, నగర పంచాయతీలు)లకు మాత్రమే పరిమితం చేసింది. ఆటు కందిపప్పు నిలిపివేయడం, ఇటు గోధుమ పిండిని పట్టణ ప్రాంతాలకే పరిమితం చేయడంపై కార్డుదారులు మండి పడుతున్నారు.

రాష్ట్ర నెట్ బాల్ పోటీలకు గొల్లపల్లి విద్యార్థులు

నెట్ బాల్ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పుత్తూరు రూరల్ మండలం గొల్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు నెట్ బాల్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కన బరిచి 9 మంది విద్యార్థులు రాష్ట్ర స్థాయి నెట్ బాల్ పోటీ లకు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు భారతి తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చిన్న తిప్ప సముద్రం, మదనపల్లి మండలంలో ఎస్‌జిఎఫ్ నెట్ బాల్ జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యాయి. పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి అండర్ 14 - విభాగంలో, సంధ్య, శృతి, పవిత్ర, ముని మోహిత్ చరణ్ తేజ, అండర్- 17 విభాగంలో వరుణ్, ఉదయశ్రీ, మౌనిక, శ్రీ ఎంపికైనట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులు త్వరలో నెల్లూరు, ఎన్‌టిఆర్ జిల్లాలలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని పీడీ గోపికృష్ణ తెలిపారు. ఎంపికైన విద్యార్థులను సర్పంచ్ వనిత, వైస్ ఎంపిపి మునస్వామి రెడ్డి, పాఠశాల ఛైర్మన్ సుధాకర్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు అభినందించారు.

రాష్ట్ర హ్యాండ్ బాల్ పోటీలకు పిగిలాం విద్యార్థి

విద్యార్థిని అభినందిస్తున్నప్రధానోపాధ్యాయులు

ప్రజాశక్తి - బాలాయపల్లి : రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు పికిలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థిని ఎం శ్రీ ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ నారాయణ పేర్కొన్నారు. శనివారం రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైన సందర్భంగా అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 29వ తేదీ శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఏసీ సుబ్బారామరెడ్డి స్టేడియంలో స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన హ్యాండ్ బాల్ పోటీలలో తమ పాఠశాల విద్యార్థి ఎంపిక కావడం చాలా ఆనందంగా ఉందన్నారు. రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడమే కాకుండా జాతీయ స్థాయికి కూడా ఎంపిక కావాలని వ్యాయామ ఉపాధ్యాయులు ఎస్ శోభన్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జనసేన దెబ్బకు అధికారుల పరుగులు

జనసేననాయకుల నిరసనతో రోడ్డుకు మరమ్మతులు చేస్తున్న అధికారులు

ప్రజాశక్తి - శ్రీకాళహస్తి : పట్టణంలోని ఏపీ సీడ్స్ సర్కిల్ వద్ద అధ్వాన రోడ్డుకు మరమ్మతులు చేయాలని జనసేన చేపట్టినవినూత్న నిరసన కు ఆర్‌అండ్‌బి అధికారులు స్పందించారు. శనివారం గుంత ల్లో చిప్స్, మట్టిని నింపి మరమ్మ తులు చేశారు. 24 గంటల్లో సమస్య పై స్పందించిన అధికారులకు జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి వినుత ధన్యవాదాలు తెలిపారు.

శ్రీ ప్రగతి స్కూలులో గ్రీన్ కలర్స్ డే

ప్రజాశక్తి - కోట : కోట మండలంలోని శ్రీ ప్రగతి విద్యానికేతన్ పాఠశాలలో శనివారం గ్రీన్ కలర్స్ డే' ను నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రైమరీ విద్యార్థులందరూ ఆకుపచ్చని దుస్తులు ధరించి, తరగతి గదులను కూడా ఆకు పచ్చని రీతిలో అలంకరించారు. రంగులన్నింటిలో ఆకుపచ్చ రంగు ఎంతో ప్రాముఖ్యతను కలిగివుందని, ప్రకృతి రంగు ఆకుపచ్చ అని, ఆకుపచ్చ రంగు మాన సిక ప్రశాంతతకు ప్రతీక అని, ఎదుగుదలకు సూచకమని పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు..వృక్షాలతో ఆకుపచ్చ పరిసరాలను పచ్చని చెట్లతో నింపాలని రంగు ప్రాముఖ్యతను విద్యార్థులు పాటల రూపంలో చక్కగా వివరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యా సంస్థల ఛైర్మన్ పసుపులేటి కిషోర్ పాల్గొన్నారు.

మిగిలిన సీట్ల భర్తీకి స్పాట్ అడ్మిషన్లు

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో 2023- 24 విద్య సంవత్సరానికి సంబంధించి మిగిలిన సీట్ల భర్తీకి రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ స్పాట్ అడ్మిషన్ నోటిఫికేషన్ జారీ చేసిందని కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ భవాని శంకర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 3న గూడూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో సివిల్ ఇంజనీరింగ్, మెకానికల్ ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, మైనింగ్ , తదితర విభాగాల్లో స్పాట్ అడ్మిషన్ లు జరుగుతాయని తెలిపారు. 10వ తరగతి ఉత్తీర్ణత సాధించి పాలిసెట్ 2023 ఎంట్రన్స్ రాసిన వారు, రాయని వారు కూడా అర్హులు అని తెలిపారు. వివరాల కోసం 9912322600, 9989085540, 9121878042, 9030229199 నెంబర్లు ను సంప్రదించాలన్నారు.

స్కిల్ డెవలప్‌మెంటు సెంటర్ పరిశీలన

ప్రజాశక్తి -గూడూరు : గూడూరు ఆదిశంకర ఇంజనీరింగ్ కళాశాలలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ను టీడీపీ మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఆనం రామనా రాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ తో కలసి పరిశీలించారు. కళాశాలలో స్కిల్ డెవలప్‌మెంట్ కోసం ఏర్పాటు చేసిన యంత్రాలను పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబును అన్యాయంగా, అక్రమంగా అరెస్టు చేశారని వైసీపీ నేతలు అంతకుఅంత అనుభవిస్తారన్నారు. స్కిల్ డెవలప్‌మెంటు సెంటర్ లో ఉన్న కోట్ల రూపాయలు మిషనరీ అంతా వైసీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు అమ్మ, తాతలు తెచ్చిపెట్టారా? అని ప్రశ్నించారు. టిడిపి హయాంలో ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ ద్వారా లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పించిన స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ లను కొనసాగిస్తే తప్పేంటి?' అని వైసీపీ నేతలను ఉద్దేశించి అన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు వస్తుంటే వైసీపీ నేతలకు కడుపుమంటగా ఉందని రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శలు చేశారు. పనికి మాలిన ప్రభుత్వం వైసీపీ అని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు.

భవన నిర్మాణ కార్మికులను ఇబ్బందులకు గురిచేయొద్దు..

పోలీసుల తీరుకు సిఐటియు నాయకుల ధర్నా

భవన నిర్మాణ కార్మికులతో కలిసి ధర్నా నిర్వహిస్తున్న సిఐటియు సిల్లా కార్యదర్శి వెంకటేష్

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పట్టణంలోని తహశీల్దారు కార్యాలయం దగ్గర ప్రతిరోజూ ఉదయం ఏడు గంటలకు వచ్చి 8.30 గంటల వరకు వారి వారి పనులకు వెళ్లే భవన నిర్మాణ కార్మికులను గత 30 సంవత్సరాలుగా ఎలాంటి ఇబ్బందులకు లేకుండా వెళుతున్నారని, వారికి ఎలాంటి ఇబ్బందులకు గురిచేయొద్దని సిఐటియు నాయకుల ధర్నా నిర్వహించారు. శనివారం ఉదయం పుత్తూరు ఎస్ఐ వారి సిబ్బందితో కలిసి అక్కడ నిలబడిన భవన నిర్మాణకార్మికులను 'ఇక నుండి ఇక్కడ ఉండడానికి వీలులేదు..!' అని వారిని ఇబ్బందులకు గురిచేసి తరిమి వేశారు. సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ వెంకటేష్ జోక్యం చేసుకొని తహశీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ వెంకటేష్ మాట్లాడుతూ రోజువారి కూలి పనులకు వెళ్లే వారు ట్రాఫిక్ సమస్యకు ఎలాంటి ఇబ్బంది కలిగించడం లేదని చెప్పినా ఎస్ఐ పట్టించుకోకుండా భవన నిర్మాణ కార్మికులను తరిమి వారి సిబ్బందితో కలిసి వేశారన్నారు. అనంతరం బిల్డింగ్ వర్కర్ తో కలిసి టిబి రోడ్డు దగ్గర రోడ్డుపై బైఠాయించారు. సిఐటియు నాయకులు, ఎస్ఐ మధ్య వివాదం చోటుచేసుకుంది. అనంతరం సిఐతో ఫోన్లో మాట్లాడిన తర్వాత ఇకపై ఎలాంటి సమస్య జరగదని హామీ ఇచ్చారు. పుత్తూరు తహశీల్దారు కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష ను సద్వినియోగం చేసుకోవాలి: ఎంపిపి

ప్రజాశక్తి -పుత్తూరు టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి. పేద ప్రజల కోసం ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని. మండల అధ్యక్షురాలు మునివేలమ్మ పేర్కొన్నారు. రూరల్ మండలంలోని కేబీఆర్ పురం పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష పథకం కింద ప్రజలకు డాక్టర్లు వైద్య పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్. ఇ. కళ్యాణి, డాఎఎవ ఆర్ చైతన్య (జనరల్ ఓ.పి), ఎఎవ నిర్మల (గైనకాలజీ) వైద్యులు భార్గవ్ యోగేష్ (చిన్న పిల్లలకు), అరవింద హాస్పిటల్ తిరుపతి వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తొమ్మిది మంది విద్యార్థులను పరీక్షించి మందులు అందించారు. అలోపు ఈ పథకం కింద ఐదుగురిని సిఫారు చేశారు. జగనన్న కంటి వెలుగు కింద 27 మందిని సర్జరీకి సిఫారు చేశారు. ఈ కార్యక్రమాన్ని తిరుపతి జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా శాంతకుమారి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

గూడూరు టౌన్ : ప్రజలందరి ఆరోగ్య సంరక్షణే లక్ష్యంగా, రాష్ట్రంలోని ప్రతి ఒక్కరి ఆరోగ్యం గురించి వాకబు చేసి, ముందస్తుగానే ఆరోగ్య సమస్యలను పరిష్కరించడానికి, ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపట్టిందని గూడూరు ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్ రావు పేర్కొన్నారు. గూడూరు పట్టణంలోని సొసైటీ ప్రాంతంలోని ఆయన నివాసంలో శనివారం సాయంత్రం నాయకులతో కలిసి సమావేశం నిర్వహించారు.

శ్రీకాళహస్తి: అందరి ఆరోగ్యమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కుమార్తె పవిత్రా రెడ్డి అన్నారు. పట్టణంలో శనివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. రోగాలను ముందస్తుగా గుర్తించి ఎలాంటి ఖర్చు లేకుండా నయం చేసే ఆరోగ్యవంతమైన కుటుంబాలను చూడటమే జగనన్న ఉద్దేశమని ఆమె చెప్పారు. ట్రస్ట్ బోర్డ్ ఛైర్మన్ అంజూరు శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు పాల్గొన్నారు.

మోత మోగింది

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ ను ఖండిస్తూ నారా లోకేష్ ఇచ్చిన పిలుపు మేరకు శనివారం రాత్రి ఏడు గంటలకు పార్టీ నాయకులు ప్రజలు కలిసి మోత మోగించారు. ఈ కార్యక్రమంలో మిస్కిల్ రవి, యం.సుబ్బయ్య, ఉమేష్ రావు, బీమాల భాస్కర్, మణి, షేక్ రఫీ, గౌరి బాయి పాల్గొన్నారు.

పుత్తూరు టౌన్ : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ పుత్తూరు పట్టణంలో సాయంత్రం 7గంటల నుండి 7.5 గంటల వరకు టిడిపి చిత్తూరు పార్లమెంటరీ ఉపాధ్యక్షులు గంజి మాధవయ్య, పట్టణ అధ్యక్షులు గాలి జీవరత్నం నాయుడు, రాష్ట్ర తెలుగు యువత మీడియా కోఆర్డినేటర్. డి జి ధనపాల్, రాష్ట్ర వాణిజ్య అధికార ప్రతినిధి డి ఎస్ గణేష్ ఆధ్వర్యంలో విజిల్స, బైక్ హారన్లు మోగించి నిరసన తెలిపారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే

మాట్లాడుతున్న కళాశాల ఆర్ఐఓ ప్రభాకర్‌రెడ్డి

ప్రజాశక్తి -ఏర్పేడు: నేటి యువతే- రేపటి ప్రపంచ భవిష్యత్తని పాపా నాయుడు పేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆర్.ఐ.ఓ.జి.వి ప్రభాకర్ రెడ్డి సందేశమిచ్చారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో చేరిన విద్యార్థులకు రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థులు స్వాగత కార్యక్రమం ఏర్పాటు చేశారు.ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మధ్యతరగతి దిగు మధ్యతరగతి విద్యార్థులకు చదువు ఒకటే ఉన్నత స్థానానికి చేర్చగలన్నారు. జ్ఞానాన్ని మించిన ఆయుధం లేదన్నారు. విద్యార్థుల్లో సాంస్కృతిక వికాసం ఆసక్తిని ప్రోత్సహిస్తున్నారు. కళాశాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఆదే విధంగా అన్ని సబ్జెక్టులకు రెగ్యులర్ లెక్చరర్స్ ఉన్న ఈ కళాశాలలో విద్యార్థుల ఉపయోగించుకుని ఎదగాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ జలగం రామానుజులు, రాఘవరెడ్డి. ఉమా, అమరేశ్వర్ రెడ్డి, ఎస్ వి సురేష్, శంకరయ్య, వెంకట సుబ్బమ్మ సువర్ణ, సోమశేఖర్ బాబు, షఫీర్ అహ్మద్, శ్రీమన్నారాయణ, నారాయణరెడ్డి, వై వి రావు, సాయి తేజ , విద్యార్థులు పాల్గొన్నారు.

జాతీయ కుస్తీ పోటీలకు అంబేద్కర్ గురుకులం విద్యార్థి

జాతీయ కుస్తీ పోటీలకుఎంపికైన విద్యార్థిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

ప్రజాశక్తి - కోట : కృష్ణా జిల్లా నున్నా బాలుర జడ్ పి పాఠశాలలో సెప్టెంబర్ 21, 22, 23 తేదీల్లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో భాగంగా కుస్తీ పోటీల్లో సీనియర్ ఎంపీసీ చదువుతున్న టి చంద్రపాల్ 60 కేజీల విభాగంలోని ఫ్రీ స్టైల్‌లో బంగారు పతకం సాధించారని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల ప్రిన్సిపాల్ అద్దూరి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఎంపిక అయిన విద్యార్థి మధ్యప్రదేశ్ లో అక్టోబర్ 8వ తేది నుండి 8వ తేది వరకు నిర్వహించనున్న జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థిని ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు. విద్యార్థికి శిక్షణ ఇచ్చిన పీడీ కుమార్, పిఇటి డి రమణయ్యను ప్రిన్సిపాల్ అభినందించారు.

బిఎల్‌వోలు విధులు తప్పకుండా నిర్వహించాలి..

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : ఎన్నికల అధికారి ఆదేశాలు మేరకు రాబోవు ఎన్నికల్లో బి ఎల్ వో లు వారికి కేటాయించిన విధులను తప్పకుండా పాటించాలని, నగరి నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, రెవెన్యూ అధికారి సుజన పేర్కొన్నారు. నగరి నియోజక వర్గంలో, ఎన్నికల రిటర్నింగ్ అధికారి సుజన అధ్యక్షతన ఎన్నికల అసిస్టెంటు రిటర్నింగ్ అధికారులు, తహశీల్దార్, వడమాలపేట, నగరి తహశీల్దార్, పుత్తూరు పురపాలక సంఘ కమిషనరు ఆధ్వర్యంలో పుత్తూరు పట్టణంలో నగరి నియోజక వర్గ బిఎల్‌వోలు, సూపర్ వైజర్లు స్థానిక జెబిఆర్ కన్వెన్షన్ హాల్ లో శనివారం మానిటరింగ్ సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. బిఎల్‌వోలకు తగిన సూచనలు, సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో. మున్సిపల్ కమిషనర్ కెఎల్‌ఎన్ రెడ్డి, సచివాలయ సెక్రటరీలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

తిరుపతి జిల్లా వైసిపి సమీక్షా సమావేశం

ప్రజాశక్తి -తిరుచానూరు: తిరుపతి జిల్లా వైసిపి సమీక్ష సమావేశం తిరుచానూరు ఓ ప్రైవేట్ హోటల్ లో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపి విజయసాయి రెడ్డి నాయకులతో ఆయా నియోజకవర్గాలు సమీక్షించి అనంతరం మీడియాతో మాట్లాడారు. 2024 లో వై.ఎస్సార్ కాంగ్రెస్ గెలుపుకు కృషి చేయాలి అని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మూడు నియోజకవర్గ లో సత్యవేడు, గూడూరు, సుళ్లూరు పేట లో వారి వేడి గా జరిగిందని ఉద్యోగ్యోతి తప్పుడు ప్రచారం చేస్తోంది. అందాలు తినేసి కంచాలు మోగిస్తారా? జనాసురుడు లా తినేసి శ్రీకృష్ణుడు వేషం వేస్తారా?' అంటు ఎద్దేవా చేశారు. గత ఐదేళ్ళ టీడీపీ పాలనలో అవినీతి ఇంట్లో ఈగలు మోత, జైల్లో దోమలు మోత అని అన్నారు. సుప్రీం కోర్టు లో బెయిల్ పిటిషన్ తిరస్కరించిన తర్వాత నే ప్రైమ్ నిందితుడు గా రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్నారు. 2.35 లక్షల కోట్లు సంక్షేమ పథకాలు కింద అందిస్తే, మమల్ని తప్పు ఒడుతూ చంద్రబాబు నాయుడు గత ఐదేళ్ల లో సంక్షేమ పథకాలను ఇవ్వకుండా కేంద్ర నిధులు దోచిన నందుకు కంచాలు మోగిస్తారా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి ఎక్కడ నుంచి అయినా ఎ ్వ ల ని చే యొచ్చని, విజయ దశమి నుంచి సీఎం జగన్ మోహన్ రెడ్డి విశాఖ పట్నం నుంచి పాలన చేస్తారు అని చెప్పామన్నారు. ఛీ కుంభకోణం, స్కిల్ కుంభకోణం లో చంద్రబాబు సిద్ధ హస్తుడు. షెడ్యూల్ ప్రకారం ఏప్రిల్ లో ఎన్నికలు జరుగుతాయి, గతం కంటే ఎక్కువ గా స్థానాలు సాధించి అధికారం లోకి వస్తాం. చంద్రబాబు ఐదు, ఆరు లక్షల కోట్ల ఆస్తులు కూడా బెట్టారు. ముందుగా తిరుపతి జిల్లా వైసిపి జిల్లా అధ్యక్షుడు, నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఏడు నియోజకవర్గాలు గెలుపు కు కృషి చేయాలని పిలుపునిచ్చారు. వెంకటగిరి కు సీఎం జగన్ నేతృత్వం కు వచ్చి పోలేరమ్మ జాతర రాష్ట్ర పండుగ గా ప్రకటించారన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి, ఎంపి గురుమూర్తి, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం పాల్గొన్నారు.

ఎస్విసిఈలో కెటియూ-వి5పై వర్క్‌షాప్

కెటియూ-వి5పై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతి-కరకంబాడీ మార్గంలోని శ్రీ వెంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్‌లో గత ఆరు రోజుల పాటు 'ఎస్విసిఇ' ఈ-ఎపిఎస్ఎస్‌డిసి సంయుక్తంగా కెటియూ-వి5' అంశంపై కంప్యూ టర్ ప్రయోగాలలో శిక్షణ ఇచ్చారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఈ వర్క్‌షాప్‌ను ఎపిఎస్ఎస్‌డిసి డీపాల్ సిస్టమ్ శిక్షకులు జి.సుమోహనా హాజరై విద్యార్థులకు భవిష్యత్తులో కంప్యూటర్‌తో చేసే ప్రయోగాల వల్ల కలిగే ఉద్యోగ ఉపాధి అవకాశాలను వివరించారు. ప్రిన్సిపాల్ సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఇటువంటి వర్క్‌షాప్‌లను విద్యార్థులు చక్కగా సద్వినియోగం చేసుకొని కళాశాల ద్వారా నిర్వహించే క్యాంపస్ సెలక్షన్లలో బహుళజాతి కంపెనీలలో ఉద్యోగాలు పొందే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ ఎమ్ చంద్రశేఖర్ రెడ్డి, ఇతర అధ్యాపకులు కె.హర్షవర్ధన్ రెడ్డి, డి. అంజన్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

రోడ్లు, డ్రైయినేజీల సమస్యలు పరిష్కరించండి

ప్రజాశక్తి - గూడూరు టౌన్: గూడూరు పట్టణంలోని పలు ప్రాంతాల్లో అస్తవ్యస్తంగా ఉన్న సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణాలను వెంటనే మరమ్మతులు చేయాలని జనసేన పట్టణ అధ్యక్షులు పెద్దిశెట్టి ఇంద్రవదన్ కుమార్ కోరారు. జనసేన పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం మునిసిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఎస్ఎన్ రోడ్లలో నిర్మిస్తున్న సీసీ రోడ్డుకి ఇరువైపులా డ్రైన్ నిర్మాణం చేపట్టకుండా రోడ్డు వేస్తున్నారని అక్కడ వర్షం నీరు ఆగడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, డ్రైనేజీలు నిర్మించాలని కోరారు. మహాలక్ష్మమ్మ వీధిలో కాలువలు కట్టి రోడ్డు నిర్మించ లేదని వెంటనే నిర్మించాలని కోరారు. పట్టణంలో అస్తవ్యస్తంగా ఉన్న రోడ్లు,డ్రైన్ ల నిర్మాణాలను బాగు చేయాలన్నారు. అనంతరం పురపాలక కమిషనర్ కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో జనసేన పట్టణ అధ్యక్షులు పెద్దిశెట్టి ఇంద్రవదన్ కుమార్, ప్రధాన కార్యదర్శులు విష్ణు, సాయి కిరణ్ , శంకర్, శివ, వాసు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను సన్మానించిన ఇమామ్ ఖాదర్ షబ్బీర్ అహ్మద్

గడపగడపకు మన ప్రభుత్వంలో పాల్గొన్న ఎమ్మెల్యే బియ్యపుమధుసూదనరెడ్డి

ప్రజాశక్తి -రేణిగుంట : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలన దేశానికే ఆదర్శమని శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి తెలిపారు. శనివారం గడపగడపకు మన ప్రభుత్వంలో భాగంగా పట్టణంలోని పాంచాలి నగర్ గౌరినగర్ లో పాల్గొన్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డికి స్థానిక వార్డు మెంబర్ ఇమామ్ ఖాదర్, వైసిపి ముస్లిం మైనారిటీ పట్టణ ఉపాధ్యక్షులు షబ్బీర్ అహ్మద్, సర్పంచ్ నగేష్ ఆలువాలో సన్మానించి పూలమాలతో ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందుతున్నాయా? సమస్యలు ఏమైనా ఉంటే చెప్పండి తక్షణం పరిష్కరిస్తామని ప్రజలను పలకరిస్తూ ఎమ్మెల్యే వెళ్లుతున్న తీరు చారిత్రాత్మకం. గడపగడపలో ప్రజలు ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డికి జై అంటూ నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడలేని విధంగా ప్రభుత్వం నుండి ప్రజలకు సంక్షేమ పథకాలు అందించి కోసం వాలంటీర్ వ్యవస్థని మన సీఎం ఏర్పాటు చేసి ప్రతి వ్యక్తికీ ప్రభుత్వం నుండి సంక్షేమ పథకాలు డైరెక్ట్ గా ప్రజలకు అందిస్తూ జగనన్న దేశానికి ఆదర్శవంతమైన ముఖ్య మంత్రి అయ్యారని ఆనందం వ్యక్తం చేశారు. పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించిన ఏకైక ముఖ్యమంత్రి మన జగనన్న అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కంపాటి హరిప్రసాద్ రెడ్డి, జడ్పీటీసీ సందీప్‌రాజ్, వైసిపి మండలాధ్యక్షుడు గాజులమండ్యం సర్పంచ్ గంగారి రమేష్, పట్టణ సర్పంచ్ నగేష్, మాజీ ఎంపీటీసీ జ్ఞానయ్య, పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్, పట్టణ ప్రధాన కార్యదర్శి జగదీ, ముస్లిం మైనారిటీ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ రసూల్, వైస్ ఎంపీపీ సుజాత, వైకాపా సీనియర్ నాయకులు రాజేంద్ర దయాకర్ రెడ్డి, ముస్లిం మైనారిటీ మండల అధ్యక్షుడు అబ్బుల్ ఖదీర్, ముస్లిం మైనారిటీ పట్టణ ఉపాధ్యక్షుడు షబ్బీర్ అహ్మద్, జిల్లా జాయింట్ సెక్రెటరీ ఇమామ్ ఖాదర్, నాదన్, మైనార్టీ నాయకులు ముమ్మడ్ మన్సూర్, జాన్ బాషా, షేక్ మహాబ్ ఇన్నాయత్, ఎలక్ట్రికల్ మాబు, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీసేందుకే హ్యాకథాన్

అసిస్టెంట్ ప్రొఫెసర్ వివేకానంద రెడ్డి

ప్రజాశక్తి- రేణిగుంట : విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీసి వివిధ రకాల మోడళ్లను తయారు చేయడమే హ్యాకథాన్ ఉద్దేశమని శ్రీ వెంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ వివేకానంద రెడ్డి స్పష్టం చేశారు. శ్రీకాళ హస్తి స్మార్ట్ ఇండియా ఇంటర్నల్ హ్యాకథాన్ 2023 రేణిగుంట మండలంలోని కరకంబాడి రోడ్ లో ఉన్న శ్రీరామ ఇంజినీరింగ్ కాలేజ్ లో ఈ నెల 27న స్మార్ట్ ఇండియా ఇంటర్నల్ హ్యాకథాన్ 2023 ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ వెంకటేశ్వర ఇంజినీరింగ్ కాలేజ్ యూనివర్సిటీ క్యాంపస్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డి.వివేకానందరెడ్డి విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసి వివిధ రకాల మోడల్ ని తయారు చేయడమే హ్యాకథాన్ ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.జయచంద్ర మాట్లాడుతూ అన్ని రంగాలలోను విద్యార్థులను ప్రోత్సహిస్తున్న కళాశాల యాజమాన్యం ఎల్లప్పుడు ముందు ఉంటుందన్నారు. విద్యార్థులు చేసిన వివిధ నమూనాలను తిలకించి అందులో ఉత్తమమైనవి ఎంపిక చేసి విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ మన్నెం రామిరెడ్డి, డైరెక్టర్ మన్నెం రామసుబ్బారెడ్డి, మన్నెం అరవిందకుమార్ రెడ్డి, ఐఐసి కోఆర్డినేటర్ ఎస్ వాసు, కన్వీనర్ టి కాటయ్య, కో కన్వీనర్ టి శ్రీనివాసన్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇస్రో ఓల్డ్ స్పేస్ వీక్ క్విజ్ కాంపిటేషన్ లో పల్లం విద్యార్థుల విజయం

ప్రజాశక్తి -వేర్పేడు: శ్రీహరికోట ఇస్రో వారు నిర్వహించిన ఇస్రో ఓల్డ్ స్పేస్ వీక్ క్విజ్ కాంపిటేషన్ పోటీలో మండల స్థాయి నుండి జిల్లా స్థాయికి జిల్లా పరిషత్ పాఠశాల పల్లం విద్యార్థులు బి హేమ, పి ధన్య, ఎస్ విష్ణు ప్రియ వారసులు ఒకటి రెండు మూడు బహుమతులను కైవసం చేసుకున్నారు. డ్రాయింగ్ జూనియర్ విభాగంలో జి మహేష్ జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరందరూ త్వరలో శ్రీహరికోట ఇస్రోలో జరగనున్న జిల్లాస్థాయి పోటీలకు ఏర్పేడు మండలం తరఫున ప్రాతినిధ్యం వహిస్తారు. సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి. ఆనంద్ ప్రసాద్ మా ట్లా డు తూ బహుమతులను కైవసం చేసుకున్న విద్యార్థులను గుర్తించి సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఛైర్మన్ సుధాకర్ రెడ్డి, కె.వి బాబు, మోహన్ బాబా, చలపతి, రెడ్డప్పగుర్రప్ప, సత్యవతి, ఓబులమ్మ సురేష్, భారతి, రామ సుబ్బమ్మ విజయ్ శేఖర్ పాల్గొన్నారు.

ఘనంగా వినాయక నిమజ్జనం

ప్రజాశక్తి -తిరుచానూరు: ముళ్లపూడి గ్రామంలో 11వ రోజు వినాయక నిమజ్జనానికి స్టార్ బాయ్స్ శ్రీ కారం చుట్టారు. ఈ కార్యక్రమం ముళ్లపూడి సర్పంచ్ సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. సర్పంచ్ సురేష్ రెడ్డి, స్టార్ బాయ్స్ ని ప్రోత్సహిస్తూ సర్పంచ్ సురేష్ రెడ్డి గంగమ్మ గుడి వద్ద నుంచి కేరళ డప్పు, డప్పు వాయిద్యాలతో అంగరంగ వైభవంగా నిమజ్జనానికి ముందుకు సాగారు. సర్పంచ్ సురేష్ రెడ్డి ఉరేగింపుగా పాలరెడ్డి ఇంటి వద్దకు చేరుకుని సారె సమర్పించారు. అనంతరం మాట్లాడుతూ వినాయకుని సేవలో తరించడం తాను చేసుకున్న భాగ్యంగా భావిస్తున్నాన్నారు. ఇలా 11 రోజులు పాటు భక్తిగా వినాయకుని పూజలు చేసి నిమజ్జనానికి వెళ్తున్న స్టార్ బాయ్స్ ను పేరుపేరున అభినందించారు. ఈ కార్యక్రమంలో ముళ్లపూడి ఎంపిటిసి వాసు స్టార్ బాయ్స్ ముళ్లపూడి ప్రముఖులు పాల్గొన్నారు.

In The Court of the Senior Civil Judge
Court of Nuzvidu
E.P.No.11/2015, O.S.No.630/2009
Margadarsi Chit Fund Pvt. Ltd., Tirupati represented by its Manager/Foreman ...Decree Holder
V/s
G.Haritha & Others ...Judgement Debtors
R-54 Notice to J.dr No.6
Jd6) P.Subramanyam Reddy, S/o P.Ranga Reddy, Flat No.203, 2nd Floor, D-Block, Raghunadha Residency Apartment, Tirupati, CTR Dist. Now Tirupati Dist.
Please take R-54 notice that the above E.P. is posted to 10.11.2023 for your appearance before the above said Honourable Court at 10.30 A.M., either in person or through an Advocate and raise your objections if any, failing which the case will be decided in your absence, as exparte.
Hg. Date: 10.11.2023
M.RAMESH
Advocate, Nuzvidu

IN THE COURT OF II ADDITIONAL DISTRICT JUDGE : MADANAPALLE
O.S. No. 12 / 2019
M.Pushpa. ...Plaintiff
Vs
G.Saila kumari and others. ...Defendant
SUIT SUMMONS TO 7th DEFENDANT
To,
Mangani Jayachandra Reddy, S/o M.Krishna Reddy, R/at.3-1-106, Vidhya Nagar, Colony Peroor Panchayath, S.V.U.Post, Tirupathi Town.
Sir,
The above matter stands posted for your appearance on 18-10-2023, hence you can appear on the above said date before the above said Court at about 10.30. AM either in person or through your counsel and file your objections, if any failing which the matter will be decide against you as exparte.
//By Order of the Court//
C.SANJAY KUMAR, B.Com., B.L.,
Advocate for Plaintiff, Madanapalle.